# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 2 డిసెంబర్, 2020.

ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టి పన్నుల భారాలు మోపే మున్సిపల్ చట్ట సవరణలను ఏకపక్షంగా అసెంబ్లీలో ఆమోదించడం గర్హనీయం. నేడు రాష్ట్రవ్యాపితంగా సిపిఐ(యం) ఆధ్వర్యంలో 90 పట్టణాలలో, 100 కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం షరతులను సాకుగా చూపి రాష్ట్రంలోని వైయస్సార్ ప్రభుత్వం మున్సిపల్ చట్ట సవరణలను అసెంబ్లీలో ఆమోదించటం శోచనీయం. శాసనసభలో ఆమోదించిన ప్రజావ్యతిరేక చట్ట సవరణలకు, భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపు మేరకు నేడు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 90 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో 100 కేంద్రాలలో ధర్నాలు, నిరసనలు జరిగాయి. పలుచోట్ల జీవోలు, చట్టం కాపీలను దగ్ధం చేశారు.

కరోనా కష్టకాలంలో రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం అదనంగా పన్నుల భారాలను మోపటం తగదు. శాసన సభలో సమగ్రమయిన చర్చ జరక్కుండా సెలక్ట్ కమిటీకి కూడా పంపకుండా మెజారిటీ ఉందని సభలో ప్రజా వ్యతిరేకమైన చట్ట సవరణలను ఆమోదించడం సమంజసం కాదు. ఈ చట్ట సవరణల వలన ఆస్తి విలువ ఆధారంగా భారీగా ఇంటిపన్నులు పెరుగుతాయి. పౌర సేవలు మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, పారిశుద్ధ్యం వ్యాపార సరుకులుగా మారిపోతాయి. పౌర సేవల నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుండి రాబట్టాలనే విధానానికి చట్ట రూపం ఇవ్వడం వలన ప్రజలపై తీవ్రమైన భారం పడుతుంది. పౌర సేవలు ప్రజలకు, పేదలకు దూరమవుతాయి.

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన సంస్కరణలను రాష్ట్రాలపై రుద్దుతూ ఉంటే దానిని తిరస్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాటికి తలొగ్గటం భావ్యం కాదు. 15శాతం మాత్రమే పన్నులు పెరుగుతాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ చట్టంలో ఈ అంశాన్ని పేర్కొనక పోవడం గమనార్హం .

మున్సిపల్ ఎన్నికలు ముగియగానే జీవోలో పెట్టిన 15 శాతం పరిమితిని కూడా ఎత్తివేసి ఆస్తి విలువ ఆధారంగా పన్నులు విధిచే ప్రమాదం ఉంది. ఈ అంశంలో శాసనసభను, రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్టణ సంస్కరణలను, చట్ట సవరణలను ప్రతిఘటించక తప్పదు. పట్టణ పౌరులందరూ విశాల ఉద్యమాలు సాగించి వీటిని ఎదుర్కోవడమే పరిష్కారం. నేడు జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజలకు కార్యకర్తలకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తోంది.

జె. ప్రభాకర్

**(జె. ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి